సంపుటి :02 సంచిక :124 పేజీలు :04 వెల ₹5

అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

శనివారం 06 , జూలై 2025

# మందుబాబులకు జైలు శిక్ష



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

02

# ఢిల్లీకి మూటలు మోయడం తప్ప

- సీఎం రేవంత్ ఏం చేస్తున్నారు !
- రాహుల్, ప్రియాంక గాంధీకి డబ్బులు ఇస్తున్నారు..
- రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనయి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



# ఈ తహసీల్దార్ రూటే సెపరేట్

- సీఎం ఆఫీస్ ఉద్యోగికి పట్టపగలే చుక్కలు
- స్లాట్ బుకింగ్ ఆపేయమని మీసేవ ఆపరేటర్లకు ఆదేశాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- ఇసుక అక్రమ దందాకు మద్దతు
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆపేయగా మనోవేదనతో సీనియర్ సిటిజన్ మృతి
- ఈ అధికారి మాకొద్దు అంటూ చెట్ల తీర్థాలకు పోతున్న జనం

02

# సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఏం చేస్తున్నారు ?

- అక్కడి నుంచి ప్రజలకు ఏం తీసుకొస్తున్నారు?
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు


02

# కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదు



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మావోయిస్టులు మావాళ్ళే
- ఆయుధాలు వీడేందుకు పునరాలోచించుకోవాలి
- ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకం కావాలి
- కురవిలో ఘనంగా సీపీఐ జిల్లా మహాసభ
- మండల కేంద్రంలో ఎర్రదండు కవాతు..

02




# ధరణి' ఆపరేటర్ దందా!

- లంచం లేనిదే ఫైలు కదలదు
- మధ్యవర్తులతో కుమ్మక్కు
- రైతులను దోచుకునేందుకు కుట్ర
- నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో బాగోతం

02

నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ అవినీతికి కేంద్రబిందువుగా మారాడని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరగడంతో ధరణి ఆపరేటర్ మధ్యవర్తులతో కుమ్మక్కు వ్యవహారాలను నడిపిస్తున్నాడని సమాచారం. పనికోసం వచ్చే రైతులు నేరుగా ఆపరేటర్‌ను సంప్రదిస్తే పట్టించుకోక మధ్యవర్తుల చుట్టూ తిరుగాల్సిందేనని వాపోతున్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓ మధ్యవర్తికి కుర్చీ వేసి పక్కన కూర్చోబెట్టి, రైతుల డాక్యుమెంట్లను ఆయనతోనే మాట్లాడించి సర్దుబాటు చేస్తున్నట్లు స్థానికులు గమనించారు. ఇది ఒక్కరోజు కాదు, తరచూ ఇలా జరుగుతూనే ఉందని చెబుతున్నారు. భూముల రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాల విషయంలోనూ ఇదే ధోరణి కొనసాగుతోంది. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి పత్రానికి రూ.200 నుంచి వెయ్యి వరకు డబ్బు ముట్టజెప్పకపోతే ధరణి ఆపరేటర్ ఫైల్ కదలించడం లేదని ఆరోపణ. మధ్యవర్తుల ద్వారా లంచం ఇచ్చిన వారికి సర్టిఫికెట్‌లు డోర్ డెలివరీగా వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇచ్చేందుకు ఇష్టం లేని పేద రైతులు మాత్రం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో 'ధరణి ఆపరేటర్ దందా'ని అదుపు చేసే విధంగా ఉన్నతాధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే వ్యవస్థ అంతా మధ్యవర్తుల చుట్టూ తిరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - అక్షరదర్బార్, పరకాల



కుర్చీలో కూర్చున్న మధ్యవర్తి



# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకొస్తే కేసులు పెట్టండి

- దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు

02

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

AKSHARA DARBAR
జరిగిన నిజం చెప్పడానికి భయపడొద్దు.
చీకట్లో ఉన్న తప్పులను బయటికి తీసుకొద్దాం.
మీకు తోడుగా 'అక్షర దర్బార్'
మీరు చెప్పాలనుకున్నది ఈ వాట్సాప్ నంబర్‌కు పంపండి:
7680992278

# ఢిల్లీకి మూటలు మోయడం తప్ప

- సీఎం రేవంత్ ఏం చేస్తున్నారు !
- రాహుల్, ప్రియాంక గాంధీకి డబ్బులు ఇస్తున్నారు..
- రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనయి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: "ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బ్యాంక్ ఖాతాలు పెంచడానికి ఢిల్లీకి మూటలు పంపడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డికి ఇంకో పని ఉందా?" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. "72 గంటలు టైమ్ ఇస్తున్నా.. ఎక్కడైనా చర్చకు రా.. కేసీఆర్ అవసరం లేదు.. మేమే సరిపోతాం" అంటూ ఘాటు సవాల్ విసిరారు. రేవంత్ మోసపూరిత పాలనను ప్రజలముందు నిలదీసేందుకు తాము సిద్ధమని హెచ్చరించారు. "రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ఇచ్చారు. ఒక్క కొత్త పథకం ప్రారంభించారా? రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రైతులకు ఎరువులు కూడా అందించలేని కాంగ్రెస్ ఎందుకు మాకు ముద్దు మాటలు చెబుతుంది?" అని ఎద్దేవా చేశారు. "రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్ ఇచ్చినది కేసీఆర్ ప్రభుత్వమే. ఇప్పుడు రైతుల ఉసురు తీస్తూ కౌలు రైతులను కూడా మోసం చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు. "ఇందిరమ్మ రాజ్యం అంటే కాలిపోతున్న మోటర్లు, ఎండిపోయే చెరువులు. వాటిని కళకళలాడేలా చేసినది మేమే. రేవంత్ చంద్రబాబు కోవర్టు. బనకచర్ల ద్వారా తెలంగాణ రైతుల గొంతు కోస్తున్నారు. రాహుల్, రేవంత్ రైతుల మీద బురద చల్లడం తప్ప ఇంకేం చేయలేరు" అని తీవ్ర విమర్శలు గుప్పించారు. "చర్చకు ఎప్పుడు, ఎక్కడైనా మేము రెడీ. రేవంత్ ఎక్కడ కావాలంటే అక్కడ రా. 8వ తేదీన సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కి వస్తున్నా. ప్రజలముందే సత్యాసత్యాలు తేల్చుకుందాం" అని కేటీఆర్ రేవంత్‌కు డైరెక్ట్‌గా సవాల్ విసిరారు.

# వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పనివేళలు

## పాత పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళలను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రోజుకు గరిష్ఠంగా 10 గంటల వరకు మాత్రమే పని చేయించేందుకు అనుమతిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వారానికి మొత్తం పని గంటలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. ఈ పరిమితిని మించితే ఉద్యోగులకు ఓవర్‌టైం (ఓటీ) వేతనం చెల్లించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. పని వేళల్లో సడలింపు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల ఆరోగ్యం, సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని రోజులో 6 గంటల పాటు పనిచేస్తే కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఆదేశించింది. విశ్రాంతి సమయాన్ని కలిపి ఏ ఉద్యోగికీ రోజుకు 12 గంటలకంటే ఎక్కువ పని చేయించరాదని శ్రమ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కొనసాగింపు కిందే ఈ పని వేళల సవరణ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కొత్త నిబంధనలు వాణిజ్య కేంద్రాలు, షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు స్పష్టంచేశారు. వాణిజ్య రంగంలో సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ కార్మిక హక్కులు కాపాడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.



అక్షర దర్బార్ Voice of the people

# వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పనివేళలు

పాత పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళలను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రోజుకు గరిష్ఠంగా 10 గంటల వరకు మాత్రమే పని చేయించేందుకు అనుమతిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వారానికి మొత్తం పని గంటలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. ఈ పరిమితిని మించితే ఉద్యోగులకు ఓవర్‌టైం (ఓటీ) వేతనం చెల్లించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. పని వేళల్లో సడలింపు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల ఆరోగ్యం, సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని రోజులో 6 గంటల పాటు పనిచేస్తే కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఆదేశించింది. విశ్రాంతి సమయాన్ని కలిపి ఏ ఉద్యోగికీ రోజుకు 12 గంటలకంటే ఎక్కువ పని చేయించరాదని శ్రమ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కొనసాగింపు కిందే ఈ పని వేళల సవరణ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కొత్త నిబంధనలు వాణిజ్య కేంద్రాలు, షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు స్పష్టంచేశారు. వాణిజ్య రంగంలో సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ కార్మిక హక్కులు కాపాడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

# సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఏం చేస్తున్నారు ?

- అక్కడి నుంచి ప్రజలకు ఏం తీసుకొస్తున్నారు?
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: "ప్రతిసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లుతున్నారు? రాష్ట్రీయ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులు ఏం అయ్యాయి?" అంటూ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన వెంటనే రాంచందర్‌రావు సీఎం రేవంత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం సర్కారుకు దిమ్మతిరిగే అంశంగా మారింది. "కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీల జాబ్ క్యాలెండర్ ఎక్కడ? ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అసలు ఒక ఉద్యోగం ఇచ్చారా? తప్పులు చేసేది వాళ్లే, కానీ నింద బీజేపీపై మోపుతున్నారు" అని విమర్శించారు. బీసీలపై కాంగ్రెస్‌కు నిజమైన మమకారం ఉందా అని రాంచందర్‌రావు ప్రశ్నించారు. "మతం ఆధారంగా బిల్లులు ఆమోదించే పార్టీ కాదు బీజేపీ. అసెంబ్లీలో మా ఎమ్మెల్యేలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చారు. పార్టీ అభివృద్ధికి కష్టపడ్డవారికి నెగ్గిపోకుండా మేము చూడం. నేను అందుకు ఉదాహరణ" అని పార్టీ పట్ల తన భరోసాను వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్‌రెడ్డి కి సూటిగా సవాల్ విసిరిన రాంచందర్‌రావు, "రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయించు పొన్నం. నిజంగా బీసీని సీఎం చేస్తే నేనే ముందు నా పదవికి రాజీనామా చేస్తా!" అని స్పష్టం చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేసిన అనంతరం రాంచందర్‌రావు పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# మందుబాబులకు జైలు శిక్ష

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 31 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షం, పరోక్షంగా గాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించిన వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకుని మద్యం సేవించిన వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానంగా వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబం సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ఈ తహసీల్దార్ రూటే సప'రేట్'

- సీఎం ఆఫీస్ ఉద్యోగికి పట్టపగలే చుక్కలు
- స్లాట్ బుకింగ్ ఆపేయమని మీసేవ ఆపరేటర్లకు ఆదేశాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- ఇసుక అక్రమ దందాకు మద్దతు
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆపేయగా మనోవేదనతో సీనియర్ సిటిజన్ మృతి
- ఈ అధికారి మాకొద్దు అంటూ చెట్ల తీర్థాలకు పోతున్న జనం




అక్షరదర్బార్, నిఘావిభాగం: భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ సర్కిల్ పరిధిలో ఓ తాహసిల్దార్ అవినీతికి కేరాఫ్‌గా మారారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవగాహన లేని సదరు అధికారి తీరువల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో విధులకు డుమ్మా కొడుతున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. వారం రోజుల నుంచి స్లాట్ బుకింగ్ ను నిలిపివేయాలని మీసేవ ఆపరేటర్లకు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ పెడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలిసింది. స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న ఒక సీనియర్ సిటిజన్ డాక్యుమెంట్ ఇవ్వకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తుండగా మనోవేదనతో మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతేకాదు సీఎం కార్యాలయంలోని ఒక ఉద్యోగి హైదరాబాదులో స్లాట్ బుకింగ్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వస్తే రిజిస్ట్రేషన్ ను నిలిపివేశామని తిరిగి రిటర్న్ పంపించేసినట్లు సమాచారం. ఇటీవల రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్ని మండలాల తాసిల్దార్లను ఆదేశించగా ఈ అధికారి నిర్లక్ష్యాన్ని కనబరుస్తూ నామమాత్రంగా నిర్వహించారనే టాక్ ఉంది. జిల్లా కలెక్టర్ ఇటీవల తాసిల్దారుల పనితీరుపై రివ్యూ చేయగా రేటింగ్ లో సదరు అధికారి వెనుకబడి ఉన్నట్లు తెలిసింది. అలాగే తాను విధులు నిర్వహిస్తున్న మండలంలో ఇసుక అక్రమ దందా యదేచ్ఛగా జరుగుతుండటంపై ప్రజలే తిరగబడుతున్నా అధికారి నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. గత తహసిల్దార్ తన అకౌంట్లో నిలవ డబ్బులు ఉంచిపోగా ఈ తహసిల్దార్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ డబ్బులను విత్ డ్రా చేసి తన సొంత ఖర్చులకు వాడుకున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ తహసిల్దార్ బదిలీ కావాలని కోరుకుంటూ జనం వనభోజనాలకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

# కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మావోయిస్టులు మావాళ్ళే
- ఆయుధాలు వీడేందుకు పునరాలోచించుకోవాలి
- ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకం కావాలి
- కురవిలో ఘనంగా సీపీఐ జిల్లా మహాసభ
- మండల కేంద్రంలో ఎర్రదండ కవాతు..

అక్షరదర్బార్, కురవి: కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదని, అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు.. అమిత్ నువ్వు కమ్యూనిస్టులను లేకుండా చేయలేవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. కురవి మండల కేంద్రంలోని ఎండీ లియాఖత్ అలీ, సురేందర్కుమార్ ప్రాంగణంలో మహబూబాబాద్ జిల్లా సీపీఐ జిల్లా మూడవ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులను చంపాలని చూసిన వారందరు కాలగర్భంలో కలసిపోయారని తెలిపారు. మావోయిస్టులు మావాళ్లేనని, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఎర్రజెండా పట్టుకున్న ప్రతి ఒక్కరు మా వాళ్లేనన్నారు. సీపీఐ 1951 వరకు సాయుధ పోరాటం చేసిందని, పరిస్థితులకు అనుగుణంగా ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టడం జరిగిందన్నారు. పూర్వకాలంలో అడవుల్లో బందిపోట్లు ఉండేవారని, ఆ బందిపోట్లు ప్రజల్లో ఉండి తిరుగుతున్నారని, మావోయిస్టులు పునరాలోచించుకోవాలని, ఆయుధాలను పక్కనపెట్టాలని, మావోయిస్టులు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. వేరు వేరుగా ఉన్న ఎర్రజెండా పార్టీలన్ని ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని, ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరాలన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం. తిరుగుతున్నారని, పునరాలోచించుకోవాలని, ఆయుధాలను పక్కనపెట్టాలని, మావోయిస్టులు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. వేరు వేరుగా ఉన్న ఎర్రజెండా పార్టీలన్ని ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని, ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరాలన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తారని వివరించారు. పదవులు ముఖ్యం కాదని, మమ్మల్ని. ప్రజలను కాదని బీఆర్ఎస్ ఫాంహౌజ్కు పోయిందని, ప్రజలకు నష్టం చేస్తే కాంగ్రెస్ గతి కూడా అంతేనని విమర్శించారు. పొత్తులు, ఎత్తుగడలు మాత్రమేనని, ప్రభుత్వాలు ప్రజలను విస్మరించినప్పుడు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ వందేళ్ల పండుగ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్రెడ్డి, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, అజయ్సారథి, తోట బిక్షపతి పంజాల రమేష్, దూదికట్ల సారయ్య, కట్టెబోయిన శ్రీనివాస్, కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్రావు, పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, వరిపెల్లి వెంకన్న, నవీన్, బాలకృష్ణ, తురక రమేష్, బుర్ర సమ్మయ్య పాల్గొన్నారు.

## - ఎరుపెక్కిన కొరవి

భారత కమ్యూనిస్టు పార్టీ మానుకోట జిల్లా మహాసభల సందర్భంగా కురవి మండల కేంద్రం ఎరుపెక్కింది జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలనుంచి తరలివచ్చిన శ్రేణులతో వీధులు ఎర్రజెండాలతో రెప రెపలాడాయి. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బహిరంగ సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా వేలాది శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్ల కొస్తే కేసులు పెట్టండి

నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేయండని నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూళ్లు ఇవ్వడం వల్ల హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూళ్లు ఇవ్వకూడదని అన్నారు. శనివారం హనుమకొండ జులైవాడలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని వాపోయారు.

సంపుటి :02 సంచిక :124 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 06, జూలై 2025

## మందుబాబులకు జైలు శిక్ష



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

02

## ఢిల్లీకి మూటలు మోయడం తప్ప

- సీఎం రేవంత్ ఏం చేస్తున్నారు !
- రాహుల్, ప్రియాంక గాంధీకి డబ్బులు ఇస్తున్నారు..
- రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనాయి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



## ఈ తహసీల్దార్ రూటే సెపరేట్

- సీఎం ఆఫీస్ ఉద్యోగికి పట్టపగలే చుక్కలు
- స్లాట్ బుకింగ్ ఆపేయమని మీసేవ ఆపరేటర్లకు ఆదేశాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- ఇసుక అక్రమ దందాకు మద్దతు
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆపేయగా మనోవేదనతో సీనియర్ సిటిజన్ మృతి
- ఈ అధికారి మాకొద్దు అంటూ చెట్ల తీర్థాలకు పోతున్న జనం

02

## సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఏం చేస్తున్నారు ?

- అక్కడి నుంచి ప్రజలకు ఏం తీసుకొస్తున్నారు?
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు


02

## కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదు



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మావోయిస్టులు మావాళ్లే
- ఆయుధాలు వీడేందుకు పునరాలోచించుకోవాలి
- ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకం కావాలి
- కురవిలో ఘనంగా సీపీఐ జిల్లా మహాసభ
- మండల కేంద్రంలో ఎర్రదండు కవాతు..

02




# ధరణి' ఆపరేటర్ దందా!

- లంచం లేనిదే ఫైలు కదలదు
- మధ్యవర్తులతో కుమ్మక్కు
- రైతులను దోచుకునేందుకు కుట్ర
- నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో బాగోతం

02



కుర్చీలో కూర్చున్న మధ్యవర్తి

నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ అవినీతికి కేంద్రబిందువుగా మారాడని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరగడంతో ధరణి ఆపరేటర్ మధ్యవర్తులతో కుమ్మక్కు వ్యవహారాలను నడిపిస్తున్నాడని సమాచారం. పనికోసం వచ్చే రైతులు నేరుగా ఆపరేటర్‌ను సంప్రదిస్తే పట్టించుకోక మధ్యవర్తుల చుట్టూ తిరుగాల్సిందేనని వాపోతున్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓ మధ్యవర్తికి కుర్చీ వేసి పక్కన కూర్చోబెట్టి, రైతుల డాక్యుమెంట్లను ఆయనతోనే మాట్లాడించి సర్దుబాటు చేస్తున్నట్లు స్థానికులు గమనించారు. ఇది ఒక్కరోజు కాదు, తరచూ ఇలా జరుగుతూనే ఉందని చెబుతున్నారు. భూముల రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాల విషయంలోనూ ఇదే ధోరణి కొనసాగుతోంది. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి పత్రానికి రూ.200 నుంచి వెయ్యి వరకు డబ్బు ముట్టజెప్పకపోతే ధరణి ఆపరేటర్ ఫైల్ కదలించడం లేదని ఆరోపణ. మధ్యవర్తుల ద్వారా లంచం ఇచ్చిన వారికి సర్టిఫికెట్‌లు డోర్ డెలివరీగా వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇచ్చేందుకు ఇష్టం లేని పేద రైతులు మాత్రం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో 'ధరణి ఆపరేటర్ దందా'ని అదుపు చేసే విధంగా ఉన్నతాధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే వ్యవస్థ అంతా మధ్యవర్తుల చుట్టూ తిరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - అక్షరదర్బార్, పరకాల



## విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్ల కొస్తే కేసులు పెట్టండి

- దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు

02

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

జరిగిన నిజం చెప్పడానికి భయపడొద్దు.
చీకట్లో ఉన్న తప్పులను బయటికి తీసుకొద్దాం.
AKSHARA DARBAR
మీకు తోడుగా 'అక్షర దర్బార్'
మీరు చెప్పాలనుకున్నది ఈ వాట్సాప్ నంబర్‌కు పంపండి:
7680992278

# ఢిల్లీకి మూటలు మోయడం తప్ప

- సీఎం రేవంత్ ఏం చేస్తున్నారు !
- రాహుల్, ప్రియాంక గాంధీకి డబ్బులు ఇస్తున్నారు..
- రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనయి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: "ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బ్యాంక్ ఖాతాలు పెంచ డానికి ఢిల్లీకి మూటలు పంపడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డికి ఇంకో పని ఉందా?" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. "72 గంటలు టైమ్ ఇస్తున్నా.. ఎక్కడైనా చర్చకు రా.. కేసీఆర్ అవసరం లేదు.. మేమే సరిపోతాం" అంటూ ఘాటు సవాల్ విసిరారు. రేవంత్ మోసపూరిత పాలనను ప్రజలముందు నిలదీసేందుకు తాము సిద్ధమని హెచ్చరించారు. "రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ఇచ్చారు. ఒక్క కొత్త పథకం ప్రారంభించారా? రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రైతులకు ఎరువులు కూడా అందించలేని కాంగ్రెస్ ఎందుకు మాకు ముద్దు మాటలు చెబుతుంది?" అని ఎద్దేవా చేశారు. "రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్ ఇచ్చినది కేసీఆర్ ప్రభుత్వమే. ఇప్పుడు రైతుల ఉసురు తీస్తూ కౌలు రైతులను కూడా మోసం చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు. "ఇందిరమ్మ రాజ్యం అంటే కాలిపో తున్న మోటర్లు, ఎండిపోయే చెరువులు. వాటిని కళకళలా డేలా చేసినది మేమే. రేవంత్ చంద్రబాబు కోవర్టు. బనకచర్ల ద్వారా తెలంగాణ రైతుల గొంతు కోస్తున్నారు. రాహుల్, రేవంత్ రైతుల మీద బురద చల్లడం తప్ప ఇంకేం చేయలేరు" అని తీవ్ర విమర్శలు గుప్పించారు. "చర్చకు ఎప్పుడు, ఎక్కడైనా మేము రెడీ. రేవంత్ ఎక్కడ కావాలంటే అక్కడ రా. 8వ తేదీన సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కి వస్తున్నా. ప్రజలముందే సత్యాసత్యాలు తేల్చుకుందాం" అని కేటీఆర్ రేవంత్‌కు డైరెక్ట్‌గా సవాల్ విసిరారు.

# వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పనివేళలు

## పాత పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళలను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రోజుకు గరిష్ఠంగా 10 గంటల వరకు మాత్రమే పని చేయించేందుకు అనుమతిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వారానికి మొత్తం పని గంటలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. ఈ పరిమితిని మించితే ఉద్యోగులకు ఓవర్‌టైం (ఓటీ) వేతనం చెల్లించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. పని వేళల్లో సడలింపు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల ఆరోగ్యం, సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని రోజులో 6 గంటల పాటు పనిచేస్తే కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఆదేశించింది. విశ్రాంతి సమయాన్ని కలిపి ఏ ఉద్యోగికీ రోజుకు 12 గంటలకంటే ఎక్కువ పని చేయించరాదని శ్రమ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కొనసాగింపు కిందే ఈ పని వేళల సవరణ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కొత్త నిబంధనలు వాణిజ్య కేంద్రాలు, షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు స్పష్టంచేశారు. వాణిజ్య రంగంలో సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ కార్మిక హక్కులు కాపాడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.




# వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పనివేళలు

## పాత పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళలను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రోజుకు గరిష్ఠంగా 10 గంటల వరకు మాత్రమే పని చేయించేందుకు అనుమతిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వారానికి మొత్తం పని గంటలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. ఈ పరిమితిని మించితే ఉద్యోగులకు ఓవర్‌టైం (ఓటీ) వేతనం చెల్లించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. పని వేళల్లో సడలింపు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల ఆరోగ్యం, సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని రోజులో 6 గంటల పాటు పనిచేస్తే కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఆదేశించింది. విశ్రాంతి సమయాన్ని కలిపి ఏ ఉద్యోగికీ రోజుకు 12 గంటలకంటే ఎక్కువ పని చేయించరాదని శ్రమ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కొనసాగింపు కిందే ఈ పని వేళల సవరణ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కొత్త నిబంధనలు వాణిజ్య కేంద్రాలు, షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు స్పష్టంచేశారు. వాణిజ్య రంగంలో సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ కార్మిక హక్కులు కాపాడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.


# సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఏం చేస్తున్నారు ?

- అక్కడి నుంచి ప్రజలకు ఏం తీసుకొస్తున్నారు?
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: "ప్రతిసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లుతున్నారు? రాష్ట్రీయ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులు ఏం అయ్యాయి?" అంటూ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన వెంటనే రాంచందర్‌రావు సీఎం రేవంత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం సర్కారుకు దిమ్మతిరిగే అంశంగా మారింది. "కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీల జాబ్ క్యాలెండర్ ఎక్కడ? ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అసలు ఒక ఉద్యోగం ఇచ్చారా? తప్పులు చేసేది వాళ్లే, కానీ నింద బీజేపీపై మోపుతున్నారు" అని విమర్శించారు. బీసీలపై కాంగ్రెస్‌కు నిజమైన మమకారం ఉందా అని రాంచందర్‌రావు ప్రశ్నించారు. "మతం ఆధారంగా బిల్లులు ఆమోదించే పార్టీ కాదు బీజేపీ. అసెంబ్లీలో మా ఎమ్మెల్యేలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చారు. పార్టీ అభివృద్ధికి కష్టపడ్డవారికి నెగ్గిపోకుండా మేము చూడం. నేను అందుకు ఉదాహరణ" అని పార్టీ పట్ల తన భరోసాను వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్‌రెడ్డి కి సూటిగా సవాల్ విసిరిన రాంచందర్‌రావు, "రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయించు పొన్నం. నిజంగా బీసీని సీఎం చేస్తే నేనే ముందు నా పదవికి రాజీనామా చేస్తా!" అని స్పష్టం చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేసిన అనంతరం రాంచందర్‌రావు పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# మందుబాబులకు జైలు శిక్ష

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 31 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షం, పరోక్షంగా గాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించిన వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకుని మద్యం సేవించిన వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపడుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానంగా వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబం సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ఈ తహసీల్దార్ రూటే సప'రేట్'

- సీఎం ఆఫీస్ ఉద్యోగికి పట్టపగలే చుక్కలు
- స్లాట్ బుకింగ్ ఆపేయమని మీసేవ ఆపరేటర్లకు ఆదేశాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- ఇసుక అక్రమ దందాకు మద్దతు
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆపేయగా మనోవేదనతో సీనియర్ సిటిజన్ మృతి
- ఈ అధికారి మాకొద్దు అంటూ చెట్ల తీర్థాలకు పోతున్న జనం




అక్షరదర్బార్, నిఘావిభాగం: భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ సర్కిల్ పరిధిలో ఓ తాహసిల్దార్ అవినీతికి కేరాఫ్ గా మారారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవగాహన లేని సదరు అధికారి తీరువల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో విధులకు దుమ్మా కొడుతున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. వారం రోజుల నుంచి స్లాట్ బుకింగ్ ను నిలిపివేయాలని మీసేవ ఆపరేటర్లకు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ పెడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలిసింది. స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న ఒక సీనియర్ సిటిజన్ డాక్యుమెంట్ ఇవ్వకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తుండగా మనోవేదనతో మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతేకాదు సీఎం కార్యాలయంలోని ఒక ఉద్యోగి హైదరాబాదులో స్లాట్ బుకింగ్ చేసుకొని తహసిల్దార్ కార్యాలయానికి వస్తే రిజిస్ట్రేషన్ ను నిలిపివేశామని తిరిగి రిటర్న్ పంపించేసినట్లు సమాచారం. ఇటీవల రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్ని మండలాల తాసిల్దార్లను ఆదేశించగా ఈ అధికారి నిర్లక్ష్యాన్ని కనబరుస్తూ నామమాత్రంగా నిర్వహించారనే టాక్ ఉంది. జిల్లా కలెక్టర్ ఇటీవల తాసిల్దారుల పనితీరుపై రివ్యూ చేయగా రేటింగ్ లో సదరు అధికారి వెనుకబడి ఉన్నట్లు తెలిసింది. అలాగే తాను విధులు నిర్వహిస్తున్న మండలంలో ఇసుక అక్రమ దందా యదేచ్ఛగా జరుగుతుండటంపై ప్రజలే తిరగబడుతున్నా అధికారి నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. గత తహసిల్దార్ తన అకౌంట్లో నిలవ డబ్బులు ఉంచిపోగా ఈ తహసిల్దార్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ డబ్బులను విత్ డ్రా చేసి తన సొంత ఖర్చులకు వాడుకున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ తహసిల్దార్ బదిలీ కావాలని కోరుకుంటూ జనం వనభోజనాలకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

# కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మావోయిస్టులు మావాళ్ళే
- ఆయుధాలు వీడేందుకు పునరాలోచించుకోవాలి
- ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకం కావాలి
- కురవిలో ఘనంగా సీపీఐ జిల్లా మహాసభ
- మండల కేంద్రంలో ఎర్రదండ కవాతు..

అక్షరదర్బార్, కురవి: కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదని, అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు.. అమిత్ నువ్వు కమ్యూనిస్టులను లేకుండా చేయలేవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. కురవి మండల కేంద్రంలోని ఎండీ లియాఖత్ అలీ, సురేందర్కుమార్ ప్రాంగణంలో మహబూబాబాద్ జిల్లా సీపీఐ జిల్లా మూడవ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులను చంపాలని చూసిన వారందరు కాలగర్భంలో కలసిపోయారని తెలిపారు. మావోయిస్టులు మావాళ్లేనని, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఎర్రజెండా పట్టుకున్న ప్రతి ఒక్కరు మా వాళ్లేనన్నారు. సీపీఐ 1951 వరకు సాయుధ పోరాటం చేసిందని, పరిస్థితులకు అనుగుణంగా ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టడం జరిగిందన్నారు. పూర్వకాలంలో అడవుల్లో బందిపోట్లు ఉండేవారని, ఆ బందిపోట్లు ప్రజల్లో ఉండి తిరుగుతున్నారని, మావోయిస్టులు పునరాలోచించుకోవాలని, ఆయుధాలను పక్కనపెట్టాలని, మావోయిస్టులు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. వేరు వేరుగా ఉన్న ఎర్రజెండా పార్టీలన్నీ ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని, ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరాలన్నారు. అదికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం. తిరుగుతున్నారని, పునరాలోచించుకోవాలని, ఆయుధాలను పక్కనపెట్టాలని, మావోయిస్టులు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. వేరు వేరుగా ఉన్న ఎర్రజెండా పార్టీలన్నీ ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని, ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరాలన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తారని వివరించారు. పదవులు ముఖ్యం కాదని, మమ్మల్ని. ప్రజలను కాదని బీఆర్ఎస్ ఫాంహౌజ్కు పోయిందని, ప్రజలకు నష్టం చేస్తే కాంగ్రెస్ గతి కూడా అంతేనని విమర్శించారు. పొత్తులు, ఎత్తుగడలు మాత్రమేనని, ప్రభుత్వాలు ప్రజలను విస్మరించినప్పుడు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ వందేళ్ల పండుగ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్రెడ్డి, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, అజయ్సారథి, తోట బిక్షపతి పంజాల రమేష్, దూదికట్ల సారయ్య, కట్టెబోయిన శ్రీనివాస్, కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్రావు, పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, వరిపెల్లి వెంకన్న, నవీన్, బాలకృష్ణ, తురక రమేష్, బుర్ర సమ్మయ్య పాల్గొన్నారు.

## - ఎరుపెక్కిన కొరవి

భారత కమ్యూనిస్టు పార్టీ మానుకోట జిల్లా మహాసభల సందర్భంగా కురవి మండల కేంద్రం ఎరుపెక్కింది జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలనుంచి తరలివచ్చిన శ్రేణులతో వీధులు ఎర్రజెండాలతో రెప రెపలాడాయి. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బహిరంగ సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా వేలాది శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకొస్తే కేసులు పెట్టండి

## నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేయండని నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూళ్లు ఇవ్వడం వల్ల హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూళ్లు ఇవ్వకూడదని అన్నారు. శనివారం హనుమకొండ జులైవాడలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని వాపోయారు.